
ఏటూరునాగారం : ప్రచారం చేస్తున్న వలియాబీ, తదితరులు


గోవిందరావుపేట : ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు


వెంకటాపూర్ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఊరూరా జోరుగా ప్రచారం

- మ్యానిఫెస్టోను వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు
- నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని వినతి
- ప్రజల నుంచి అనూహ్య స్పందన

ఏటూరునాగారం, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం ఊరూరా ప్రచారం జోరుగా సాగుతున్నది. ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని నాల్గవ వార్డులో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ముమ్మరంగా ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, వార్డు సభ్యురాలు మల్లమ్మ, నాయకులు దేపాక శ్రీరామ్, చంద్రం, వావిలాల రాంబాబు, అంతటి నాగరాజు, ముంజ రాజేందర్, వావిలాల ముత్తయ్య, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేటలో..**

గోవిందరావుపేట : బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపును కోరుతూ మండలంలో ప్రజాప్రతినిధులు, నాయకులు చేపడుతున్న ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నది. సోమవారం చల్వాయిలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీపురంలో సర్పంచ్ లావుడ్యా స్వాతి ఆధ్వర్యంలో ప్రచారంలో నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సాయికుమార్, సమన్వయ కమిటీ సభ్యుడు బూర సురేందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగు పూర్ణచందర్, లావుడ్య వాగ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ముమ్మర ప్రచారం చేపట్టారు. మండలంలోని వెంకటాపూర్‌లో సర్పంచ్ మెడబోయిన్ అశోక్, ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, ఎంపీటీసీ పోశాల అనితా వీరమల్లు, నర్సాపూర్, సింగరగుంటపల్లి, ఇంచెంచెరువుపల్లి గ్రామాల్లో నర్సాపూర్ క్లస్టర్ ఎన్నికల ఇన్‌చార్జి ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, రామంజాపూర్‌లో ఇన్‌చార్జి కూరెళ్ల రామాచారి, వెల్తుర్లపల్లిలో సర్పంచ్ జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాలయంలో బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలువాలని ప్రత్యేక పూజలు చేశారు. నర్సాపూర్‌లో కాంగ్రెస్ నాయకుడు మెడబోయిన రాజశేఖర్ బీఆర్ఎస్‌లో చేరగా ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, కోటేశ్వర్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు, నాయకులు, 100 ఓట్ల, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

**మంగపేటలో..**

మంగపేట : మండలంలోని వివిధ క్లస్టర్ల వారీగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. బోరునర్సాపురం, కమలాపురం, కోమటిపల్లి, రమణక్కపేట, చెరుపల్లి, తిమ్మంపేట తదితర గ్రామాల్లో సోమవారం క్లస్టర్ ఇన్‌చార్జిలు, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు, మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేశ్, నాయకులు శ్రీధరవర్మ, మార్పుల వెంకట్‌రెడ్డి, బాడిశ నాగరమేశ్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, నవీన్, రాజేందర్, మధుకర్, సాంబయ్య, శ్రీనివాస్, రమణ, లింగయ్య, అర్జున్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



మంగపేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


వెంకటాపూర్ : రామాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నియామక పత్రం అందజేస్తున్న లక్ష్మీనర్సింహారావు

## బీఆర్ఎస్ సాంస్కృతిక ప్రచార కార్యదర్శిగా శ్యామల్ నాయక్

ఏటూరునాగారం, నవంబర్ 6 : బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ సాంస్కృతిక ప్రచార కార్యదర్శిగా పోరిక శ్యామల్ నాయక్‌ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు నియమించారు. గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుడుగా పనిచేసిన ఆయన ఉద్యోగ విరమణ పొందారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు పాడడంలో ప్రావీణ్యం ఉన్న శ్యామల్ నాయక్‌కు నియామకపు ఉత్తర్వులను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మంగపేట మండలాధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ, నాయకులు కాకులమర్రి చిట్టిబాబు, ప్రదీప్‌రావు, వలీబాబా, ఖలీల్, రమేశ్, గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.


ఆర్వో అంకిత్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వెంకటేశ్వర్లు

## తొలి నామినేషన్ దాఖలు

ములుగు రూరల్, నవంబర్ 6 : ములుగు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం తొలి నామినేషన్ దాఖలైంది. మంగపేట మండలం నిమ్మగూడెం పరిధి దోమెడ గ్రామానికి చెందిన మద్దిల వెంకటేశ్వర్లు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఇందుకు సంబంధించిన పత్రాలను రిటర్నింగ్ అధికారి అంకిత్‌కు అందజేశారు. ఈ నెల 3 నుంచే నామినేషన్ వేసేందుకు అవకాశం ఉండగా ఎవరూ వేయలేదు.


రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

- అభ్యర్థితో పాటు ఐదుగురికే నామినేషన్ కేంద్రంలోకి అనుమతి
- జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం

ములుగు టౌన్, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాసనసభ ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచార సంబంధిత సభలు, ర్యాలీలు, సమావేశాలు, వాహనాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. జిల్లాలోని తొమ్మిది మండలాల్లో ఏడు ములుగు (109), వాజేడు, వెంకటాపురం (నూగూరు) భద్రాచలం (119) నియోజకవర్గం పరిధిలోకి వస్తున్నాయన్నారు. ఈ మండలాల పరిధిలో అనుబంధ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఐదు కిలోమీటర్ల కంటే దూరంగా ఉన్న ఓటర్ల కోసం అదనపు కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని, స్వీకరణ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఒక్క అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని కలెక్టర్ వివరించారు. సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో ప్రచారానికి అనుమతి తప్పనిసరి

ములుగు టౌన్, నవంబర్ 6 : సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్)లో ప్రచారానికి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి తప్పనిసరని జిల్లా ఫిర్యాదుల పరిరక్షణ కేంద్రం నోడల్ అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డీఎస్ వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఫిర్యాదుల పరిరక్షణ కేంద్రం ఎప్పటికప్పుడు వెబ్‌సైట్, సోషల్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షిస్తుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని వెంకన్న హెచ్చరించారు.

## ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

ములుగు టౌన్, నవంబర్ 6 : ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలు తిరస్కరణకు గురైతే వాటికి వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. మొత్తం 8 అర్జీలు రాగా కొన్నింటిని సత్వరమే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రసూనా రాణి, సీపీవో ప్రకాష్, డీఎంహెచ్‌వో అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, ఇరిగేషన్ డీఈ అప్పల నాయుడు, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, పశు సంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్, డీడబ్ల్యూవో ప్రేమలత, డీపీవో వెంకయ్య, డీసీవో సర్దార్ సింగ్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్